క్లుప్తంగా

పే రివిజన్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



కమిషన్ చైర్మన్‌కు మొక్క అందజేస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : హైదరాబాద్‌లోని సచివాలయంలో రిటైర్డ్ ఐఏఎస్, పే రివిజన్ కమిషన్ చైర్మన్ ఎన్.శివశంకర్‌ను టీఎన్జీవోస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెరిగిన ధరలకు, ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా త్వరగా నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. కమిషన్ చైర్మన్‌ను కలిసి వారిలో టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రవణ్‌కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, నాగిళ్ల మురళి, ఆకునూరి లక్ష్మయ్య ఉన్నారు.

50వేల మెజార్టీతో విజయం సాధిస్తా



మాట్లాడుతున్న దైద రవీందర్

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయిస్తే 50వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధిస్తానని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నియోజకవర్గంలో గత నాలుగున్నరేళ్లుగా కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నా కష్టానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవకాశం ఇచ్చి మద్దతు ఇస్తే విజయం సాధిస్తానని అన్నారు. ఆయన వెంట నాయకులు యూసఫ్, రియాజ్, చెనగోని రాజశేఖర్, సతీష్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుదభాక్షపల్లిలో జెడ్పీ నిధులతో మంజూరైన డ్రైయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండుగౌడ్, మాదగోని శేఖర్, పల్లె మహేందర్, ఆంబోతు లక్ష్మణ్, జాటోతు పూలమ్మ, హనుమంతు పాల్గొన్నారు.

మునుగోడును మున్సిపాలిటీగా మార్చాలి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడును మున్సిపాలిటీగా మార్చాలని అలాగే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని భారతీయ ప్రజా పార్టీ జాతీయ నాయకుడు మాదగోని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయం చండూరులో ఏర్పాటు చేయడాని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కావాలనే మునుగోడును పాలకులు వెనుకబాటుకు గురిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు కూరేళ్ల వెంకటకృష్ణ, ఐతరాజు సత్యం, నర్సింహ, శేఖర్ పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

• విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



నాంపల్లి : డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నాంపల్లి : తెలంగాణ అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. చండూర్ మండలంలోని బంగారిగడ్డ నుంచి నాంపల్లి మండలంలోని రాజ్యాతండా వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.56కోట్లు మంజూరు చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీచైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, కల్లు గీత సహకార కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నర్సింహ, ఏఈ మహ్మద్, మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీంధర్‌రెడ్డి, మర్రిగూడెం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి, సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ లచ్చిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల పాల్గొన్నారు.

మంత్రికి వినతుల వెల్లువ..

మండలం పాత తాలుకా కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్షాలు, ప్రజాసంఘాల, బీఎస్పీ, బీజేవైఎంల ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పలు సమస్యలపై ఆయా సంఘాల, పార్టీల నాయకులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

ఆశావర్కర్ల వినతి..

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన అనంతరం మంత్రి ఆశాకార్యకర్తలను అవహేళనగా మాట్లాడి అవమాన పరిచారని వారు ఆవేదన వ్యక్తం చేసి మంత్రి, ఎమ్మెల్యేపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పీఆర్‌టీయూ భవనం ప్రారంభించిన మంత్రి

నకిరేకల్ : పట్టణంలో రూ.55లక్షలతో నిర్మించిన పీఆర్‌టీయూ నూతన భవనాన్ని బుధవారం మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సర్వోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూ అధ్యక్షుడు కడారి అనితారెడ్డి, చంద్రారెడ్డి, నాయిని మధు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నకిరేకల్ : భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కట్టంగూర్ : గ్రామాల సమగ్రాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని పామనగుండ్ల గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టనున్న ఆరోగ్య ఉపకేంద్రం భవనం, ఎరసానిగూడెంలో రూ.90లక్షలతో బీటీ మరమ్మతులు, రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, పరడ గ్రామంలో పరడ నుంచి ఏపీ లింగోటం వరకు రూ.3.5కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి, కట్టంగూర్‌లో పెద్దవాగుపై రూ.4కోట్లతో నిర్మించే రెండు బ్రిడ్జి నిర్మాణాలకు, మండల కేంద్రంలో అయ్యప్పగుడి వీధిలో రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డుకు, మల్లారం గ్రామంలో మల్లారం నుంచి అయిటిపాముల వరకు రూ.3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు, కురుమర్తి గ్రామంలోని మార్కెట్ స్థలంలో రూ.68లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఫంక్షన్‌హాల్ నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 277మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వడ్డె సైదిరెడ్డి, సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, పుట్టు స్రుజనవెంకట్‌రెడ్డి, గుర్రం సైదులు, దాసరి సంజయ్, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్ తదితరులున్నారు.



పరడలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

విద్యార్థులకు వైద్యపరీక్షలు

చిట్యాల : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆర్‌బీఎస్‌కే బృందం వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌లు శ్రీనివాస్, గాయత్రీ, ఏఎన్ఎం కవిత, ఫార్మాసిస్ట్ రజిత, హెచ్ఎం గోలి స్లీవమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ గోలి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం : ప్రజల మౌలిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలో రూ.3.50 కోట్లతో మాధారంకలాన్-ఇటుకులపహాడ్ రోడ్డు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజాసంక్షేమ పథకాలను అమలుపరడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజామోద, ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరుస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనువాసులు, జిల్లా సమితి సభ్యులు జేరిపోతుల చంద్రమౌళి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు నూక కిరణ్, కట్టా వెంకట్‌రెడ్డి, చివుట సైదులు, మామిడి సర్వయ్య, గంట శంకర్, చాడ హతీష్‌రెడ్డి, కంబాలపల్లి కృష్ణ, సుల్తాన్ యల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇటుకులపహాడ్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులకు సన్మానం

నల్లగొండ : హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులుగా బుధవారం జిల్లాకు చెందిన జిల్లా శంకర్, నేనావత్ రాంబాబు నాయక్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నల్లగొండలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో షిప్, గోట్స్ డెవలప్‌మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, కనగల్ ఎంపీపీ కరీంపాషా తదితరులు ఉన్నారు.

కనగల్ : మండలంలోని రేగట్టే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా శంకర్ బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్‌లోని పరిశ్రమల శాఖ భవనంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్ : శంకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, తదితరులు

8గంటల పని విధానాన్ని అమలు చేయాలి



చిట్యాలలో ధర్నా చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

చిట్యాల : తపాలా శాఖలో పనిచేసే ఉద్యోగులకు 8గంటల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు పెన్షన్ ప్రయోజనం కల్పించాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధనకు బుధవారం పట్టణంలోని సబ్ పోస్టాఫీస్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీనియర్లకు సర్వీస్ ప్రకారం ఇంక్రిమెట్లు ఇవ్వాలని, ఇన్సురెన్స్ స్కీమును వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో నల్లగొండ డివిజన్ సహాయ కార్యదర్శి హరీష్‌కుమార్, అంతటి నర్సింహ, జానీపాష, నాగేశ్వర్‌రావు, రవీందర్, భార్గవ్‌రాం, యాదగిరి, రవి, శివ, స్వామి, మహేష్, వహీద్, చందన తదితరులు ఉన్నారు.

గ్రామీణ డాక్ సేవకుల సమ్మె

చండూరు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో డాక్ సేవకులు (జీడీ ఎస్‌బీపీఎం, ఏబీపీఎం) బుధవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. 8గంటల పని, పెన్షన్‌తో సహ అన్ని ప్రయోజనాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో పెండ్యాల నవీన్‌కుమార్, ఈశ్వరయ్య, సునీత, కావ్య, వినోద్, హతీరామ్ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన ధర్నా బుధవారం 7వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో అనురాధ, అండాలు, పుష్పలత, ఇంద్ర, అలివేలు, ముత్యాలు, యాదమ్మ, వెంకటమ్మ, నిర్మల, లక్ష్మమ్మ, రాములమ్మ, జానమ్మ, కలమ్మ, రమణమ్మ, శంకరమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో సీఐటీయూ మండల నాయకుడు గుడుగుంట్ల రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మెనూకు తగిన బడ్జెట్ పెంచాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు కంకణాల శోభ, మాదగోని నాగమ్మ, యాదమ్మ, ప్రమీల, లక్ష్మి, కళమ్మ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మునుగోడు : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు చేపట్టి సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు నీరుడు రాజ్యలక్ష్మి, మల్లమ్మ, అండాలు, జ్యోతి, యాదమ్మపాల్గొన్నారు.



కట్టంగూర్‌లో సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



మునుగోడులోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

గ్రామాల్లో ఉపాధిహామీ పనులు గుర్తించాలి

కట్టంగూర్ : గ్రామాల్లో కూలీలకు సరిపడా ఉపాధిహామీ పనులు గుర్తించాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పలు శాఖల అధికారులు నివేదికను సభకు విన్నవించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ సునీత, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ముత్తిలింగయ్య

కేసు నమోదు

చిట్యాల : కులాంతర వివాహం చేసుకున్న యువతిని కొట్టిన వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ మండలం అప్పాజిపేట గ్రామానికి చెందిన అమరోజు స్వామి అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించి 5నెలల క్రితం చెర్వుగట్టులో కులాంతర వివాహం చేసుకున్నారు. దీంతో యువతి తల్లి మంగళవారం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు భిక్షం, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, మామిళ్ల వెంకటయ్య, వీరమళ్ల చంద్రయ్యతో కలిసి అప్పాజిపేట వచ్చి కూతురును తీసుకెళ్లి తీవ్రంగా కొట్టించింది. వారి నుంచి తప్పించుకున్న యువతి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



విద్యార్థులకు నగదు, ప్రశంసపత్రాలు అందజేస్తున్న మన్మదా ఎక్స్‌లెన్స్ అవార్డు సభ్యులు

నల్లగొండ రూరల్ : విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యాం, మన్మదా ఎక్స్‌లెన్స్ అవార్డు సభ్యురాలు రాధారమణి అన్నారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాల్లో బీజెడ్సీలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థినులకు బుధవారం నగదు, ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1991–95లో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మన్మదా జ్ఞాపకార్థంగా ఆమె కుటుంబ సభ్యులు ప్రతి ఎడాది బీజెడ్సీలో ప్రథమ విద్యార్థినికి రూ.5వేలు, ద్వితీయ విద్యార్థినికి రూ.4వేలు, తృతీయ విద్యార్థినికి రూ.3వేలతో పాటు ప్రశంసపత్రాన్ని అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు స్వామి, వనజ, మిస్కిన్, సమత, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవవాని, జ్యోతి, నర్సింహారాజు, రాజశేఖర్, రవిచంద్ర, యాదగిరి, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

ఎంజీయూ(నల్లగొండ రూరల్) : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో పని చేస్తున్న తమను రెగ్యులరైజ్ చెయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన నిరసన బుధవారం కొనసాగింది. కాంట్రాక్ట్ అధ్యాపకులకు మద్దతుగా విద్యార్థి సంఘాలు తరగతులను బహిష్కరించాయి. కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అభినవ్, రాము, నగేష్, స్వేరో సంఘం బాధ్యులు ఆదర్శ్, నవీన్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలి

నాంపల్లి : మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేసిన రిలే దీక్షల్లో బుధవారం వారు పాల్గొని మాట్లాడారు. మండలానికి అన్ని రకాల అర్హతలున్నాయని అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి రెవెన్యూ డివిజన్ చేసే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక శాంతకుమార్, కాంగ్రెస్ నాయకులు గాదెపాక వేలాద్రి, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, డోల్ దెబ్బ మండల అధ్యక్షుడు పన్నాల మల్లయ్య, నాగరాజు, వెంకటయ్య ఉన్నారు.

ఆలయ నిర్మాణంలో వాగ్వాదం

కనగల్ : మండలంలోని అమ్మగూడెం గ్రామంలో నిర్మించే హనుమాన్ ఆలయ విషయంలో బుధవారం గ్రామంలో వాగ్వాదం నెలకొంది. సర్పంచ్ సింగం కోటేష్‌కు గ్రామస్తులకు మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో సర్పంచ్ బంధువులు గ్రామానికి చెందిన మండలి పరమేష్, గోగు సత్తయ్యపై కత్తితో దాడి చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వారిద్దరూ నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడికి పాల్పడిన 6గురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయంపై ఎస్ఐ అంతిరెడ్డిని వివరణ కోరగా.. రాత్రి వరకు మంత్రి పర్యటన ఉండటంతో బందోబస్తులో ఉన్నట్లు గురువారం విచారణ చేపట్టి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇరువురు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన ఎస్ఐ తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఐఆర్ 5శాతం ప్రకటించడం అన్యాయమని ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం మంచి పీఆర్సీ ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు.

మంత్రి హరీశ్‌రావుపై పోలీసులకు ఫిర్యాదు

మునుగోడు : రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బుధవారం బీజేపీ నాయకులు మండల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, నాయకులు మహేశ్వరం గాలయ్య, జీడిమెట్ల జానీ, అంతటి అంజి, రాజారాం ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

నల్లగొండ టౌన్ : పట్టణానికి చెందిన చిలుకూరి వెంకటేశ్వర్లు కృష్ణవేణి దంపతుల కుమార్తెలు, కుమారుడు తేజస్వి, విక్రాంతి, మోహన్‌దీప్ ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. దీంతో బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారితో వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, సిరిపోలు వెంకటపత్తి, మిర్యాల యాదగిరి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, కె.పర్వతాలు, బత్తుల శ్రీనివాస్, మిర్యాల సోమయ్య, యాదగిరి, సింగం లక్ష్మి, కంది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నల్లగొండ క్రైం : మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సీఐ డానియల్ బుధవారం అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 9మందికి కోర్టు రెండు రోజుల జైలుశిక్షతో పాటు, రూ.12వేల 500జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు నిరంతరం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.